

బొడ్డేపల్లి ఆశయ సాధనకు కృషి చేయాలి : మాజీ మంత్రి సీదిరి

విశాలాంధ్ర - కాశీబుగ్గ : దివంగత మాజీ ఎంపీ బొడ్డేపల్లి రాజగోపాలరావు ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. బుధవారం బొడ్డేపల్లి 102 వ జయంతి సందర్భంగా మూడు రోడ్ల జంక్షన్ వద్ద ఉన్న బొడ్డేపల్లి విగ్రహానికి వైకాపా నాయ కులు, కార్యకర్తలుతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి బొడ్డేపల్లి ఎనలేని కృషి చేశారని, ఆయన హయా ంలోనే వంశధార నిర్మాణానికి అంకురార్పణ జరిగిందన్నారు. ఆయనతో పాటు వైకాపా నాయకులు శిష్టు గోపి, బోర బుజ్జి, బల్లయ్య, పోతనపల్లి హరి, మార్పు యుగంధర్, సనపల సింహాచలం, బిడిఆర్ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలకు ఊతం : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా, జిల్లాలో 2029 నాటికి "అందరికీ గృహనిర్మాణం" అనే లక్ష్యాన్ని సాధించేందుకు, అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. ప్రభుత్వం జీఓఆర్టీ నెంబర్ 9 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) పథకాల క్రింద ఇప్పటికే ఇళ్ళు మంజూరు చేయబడి, నిర్మాణంలో ఉన్న ఇళ్లను పూర్తి చేయడానికి లబ్ధిదారులకు సహాయం చేయడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమని, ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ. 50,000, ఎస్టీ లబ్ధిదారులకు రూ. 75,000, పీవీటీజీ లబ్ధిదారులకు రూ. 1,00,000 అదనంగా ఇంటి నిర్మాణం కోసం అందించనున్నామన్నారు. ఈ ఆర్థిక సహాయం 10.12.2024 నాటికి నిర్మాణ దశలో ఉన్న ఇళ్లకు మాత్రమే వర్తిస్తుందన్నారు. "పేద ప్రజలకు పక్కా గృహాలు నిర్మించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ అదనపు ఆర్థిక సహాయం లబ్ధిదారులకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిర్మాణాలు పూర్తి చేసిన తర్వాత బిల్లులను వెంటనే సమర్పించాలని ఆయన సూచించారు. అధికారులు కూడా ప్రజా ప్రతినిధులకు ఈ విషయాన్ని తెలియజేసి విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మే నెలాఖరు నాటికి 12,685 గృహాలు పూర్తి చేయాలని, ఎంపీడీఓలు, హౌసింగ్ ఏఈలు ఈ ప్రక్రియను పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. ఏప్రిల్ 2025లోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికే ఈ అదనపు ఆర్థిక లబ్ధి వర్తిస్తుంది. ఈ నెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ ఎమెనిటీస్ సెక్రటరీలు అర్హత కలిగిన ప్రతి ఇంటిని తనిఖీ చేసి లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇంటి యొక్క ఫోటోను క్యాప్చర్ చేస్తారు. "లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గృహ నిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ, వార్డు ఎమెనిటీస్ సహాయకులు, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. విలేకరుల సమావేశంలో హౌసింగ్ పీడీ నగేష్ పాల్గొన్నారు.

బొడ్డేపల్లి ఆశయాలను కొనసాగిద్దాం : మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, డా.జీవితేశ్వరరావు

విశాలాంధ్ర - పలాస : దివంగత ఎంపీ, సీనియర్ పార్లమెంట్ సభ్యులు బొడ్డేపల్లి రాజగోపాలరావు ఆశయాలను కొనసాగిద్దామని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, డాక్టర్ జీవితేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావులు అన్నారు. బుధవారం బొడ్డేపల్లి 102వ జయంతి సందర్భంగా కాశీబుగ్గ కేటి రోడ్ లో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి సార్వత్రిక ఎన్నికలు 1952 నుంచి 1984 ఏడవ లోకసభ వరకు శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ నుంచి మొదటిగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొనసాగారన్నారు. మద్రాసు రాజధానిగా ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, అలాగే కర్నూలు ఆ తరువాత హైదరాబాద్ రాజధానులుగా ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయన పార్లమెంటు సభ్యునిగా పనిచేశారని, దేశంలో ఐదుగురు ప్రధాన మంత్రులైన పండిట్ జవహర్లాల్ నెహ్రూ, గుల్జారి లాల్ నంద, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల వద్ద సుదీర్ఘకాలం ఎంపీగా పనిచేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. యావత్ దక్షిణ భారత దేశంలోనే సీనియర్ పార్లమెంటు సభ్యులు ఆయనేనని,ఉమ్మడి రాష్ట్రంలో సీనియర్ బీసీ పార్లమెంటేరియన్ మరియు ఉత్తరాంధ్రలో ఉన్న బీసీ కులాలను బీసీ జాబితాలో చేర్చేందుకు కృషి చేసింది, జిల్లాలో పారిశ్రామికీకరణకు పునాదులు వేసింది, ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టించి జిల్లాకు సాగునీటిని అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. దేశంలో సహకార రంగంలో నాలుగు చక్కెర పరిశ్రమలు మంజూరు అయితే అందులో ఒక చక్కెర పరిశ్రమను ఆమదాలవలసలో ఆయన కృషి వలన స్థాపించబడిందన్నారు.1972లో ఉవ్వెత్తున లేచిన జై ఆంధ్ర ఉద్యమంలో సమైక్యవాదిగా తన వాదాన్ని గట్టిగా వినిపించిన నేత ఢిల్లీ స్థాయిలో శ్రీకాకుళంకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన గొప్ప నాయకుడు బొడ్డేపల్లి అని అన్నారు. దివంగత నేత బొడ్డేపల్లి ముందు, తరువాత అనే విధంగా జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిన ఏకైక నేత అని,సుదీర్ఘ అప్రతిహత రాజకీయ జైత్ర యాత్రలో ఆయనకు జిల్లాలో నామమాత్రపు పోటీ కూడా ఇచ్చిన రాజకీయ నాయకుడే లేదంటే అతిశయోక్తి కాదన్నారు. సమైక్యవాదిగా జై ఆంధ్ర ఏర్పాటు ఉద్యమంలో తన కంటిని పోగొట్టుకున్నారని అమెరికా వెళ్లి చికిత్స చేయించుకున్నారని గుర్తు చేశారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో అటు బొబ్బిలి సాలూరు ఇటు ఇచ్చాపురం వరకు ఆనాడు తన సమకాలిక ఇతర కులాల రాజకీయ నాయకులు అందర్నీ ప్రోత్సహించి రాజకీయంగా ఉన్నత స్థానాలను కల్పించారని అలా రాజకీయాల్లో ఆయన ప్రోత్సహించిన కుటుంబాల వారసులు ఈనాటికి కొనసాగుతున్నారన్నారు. సుదీర్ఘ కాలం జిల్లా రాజకీయాలను శాసించిన బొడ్డేపల్లి ఎన్నడూ తన కుటుంబ వారసత్వాన్ని, నిజానికి తన కులాన్ని కూడా అంతగా ప్రోత్సహించలేదని, ఆయన ప్రోత్సహించింది అంతా ఇతర కులాల వారిని మాత్రమేనని అన్నారు. బొబ్బిలి (తెర్లాం) నుంచి వాసిరెడ్డి కుటుంబాన్ని, పాలకొండ నుంచి పాలవలస కుటుంబాన్ని, శ్రీకాకుళం నుంచి అందవరపు తవిటయ్య, నరసన్నపేట నుంచి శిమ్మ, ధర్మాన కుటుంబాలను, హరిచంద్రపురం నుంచి కేపీఎన్ భూక్త, ఇచ్చాపురం నుంచి బెందాళం వెంకటేశ్వర శర్మ మొదలగు వారిని ప్రోత్సహించి రాజకీయంగా పైకి తీసుకొచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సనపల సింహాచలం, రోణంకి శ్రీనివాసరావు, నంబాళ్ల కోదండరావు, బమ్మిడి రాజారావు, కణితి దామోదర రావు, పైల శ్రీనివాసరావు, కవిటి సూరిబాబు, బగాధి హరికృష్ణ పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై జేసీ వినతులు స్వీకరణ

విశాలాంధ్ర - మందస : మండలం కొత్తపల్లి పంచాయతీ కేంద్రంలో బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన అహ్మద్ ఖాన్ రైతుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఇటీవల జరిగిన భూ రీసర్వే లో తప్పులు చోటు చేసుకోవడంతో రైతుల నుండి ఫిర్యాదులను అందుకున్న ఆయన కొత్తపల్లి పంచాయతీ కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ రీసర్వేలో తప్పులను తక్షణమే పరిష్కరించాలని స్థానిక రెవెన్యూ ఉద్యోగులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలాస ఆర్డీవో జి.వెంకటేష్, మందస తహసిల్దార్ హైమావతి, మందస సబ్ రిజిస్టర్ రఘునాధ్ పండా, డిటి కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గణపతి దంపతులకు ఎంపీపీ నివాళి

విశాలాంధ్ర - సోంపేట : మాజీ ఎంపీటీసీలు తామాడ గణపతి, తామాడ భారతమ్మల దంపతులకు ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు ఘనంగా నివాళులు అర్పించారు. గతంలో ఎంపీటీసీలుగా పని చేసిన వీరిద్దరు కేవలం 5 రోజుల వ్యవధిలో ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీపీ డాక్టర్ దాసుతో పాటు పలువురు వైసీపీ నేతలు కొర్లాం పంచా యతీలోని లక్ష్మీపురం గ్రామంలో గణపతి కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. 5 రోజుల వ్యవధిలో ముందుగా భారతమ్మ ఖిలాయిలోని కుమారుని ఇంటి వద్ద అనారోగ్య సమస్యతో మృతి చెందగా గణపతి స్వగృహంలో అనారోగ్యంతో బాధ పడుతున్న శ్రీకాకుళంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఈ ఘటన పట్ల డాక్టర్ దాసు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆ కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు

విశాలాంధ్ర - కవిటి : క్రమశిక్షణతో విద్య నభ్యసించడం ద్వారా ఉన్నత శిఖరాలు చేరు కుంటారని ఎడిషనల్ ఎస్పీ క్రైం బ్రాంచ్ (అనకాపల్లి) లమ్మత మోహనరావు అన్నారు. ఆయన బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థి కూడా బుధ వారం ఆయన పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వ హించి 10వ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ప్రి ఫైనల్ పరీక్షలలో ఉత్తమ గ్రేడ్లు సాధించిన విద్యా ర్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్య క్రమంలో హెచ్ఎం సనపల రామకృష్ణ, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

వైసీపీతోనే ప్రజా సంక్షేమం : తిలక్

విశాలాంధ్ర - టెక్కలి : వైసిపి కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమం అభివృద్ధి జరుగుతుందనే ఉద్దేశంతోనే వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైసిపి కాంగ్రెస్ పార్టీని స్థాపించారని నియోజకవర్గ ఇన్చార్జి పేరాడ తిలక్ అన్నారు. వైసిపి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం బుధవారం తిలక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టెక్కలిల్లోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ద్విచక్ర వాహన ర్యాలీతో పార్టీ కార్యాలయానికి చేరి పార్టీ జెండాను కార్యకర్తల సమక్షంలో ఆవిష్కరించారు. అనంతరం తిలక్ మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో ముఖ్యమంత్రి గా రాష్ట్రాన్ని పరిపాలించిన జగన్మోహన్ రెడ్డి రాజకీయాలకు అతీతంగా పేద ప్రజల సంక్షేమానికి, అణగారిన వర్గాల అభివృద్ధికి నిరంతరం పని చేశారని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం వందలాది మంది ప్రజాప్రతినిధులు కార్యకర్తలతో కలిసి శ్రీకాకుళంలో జరిగే ఫీజు పోరు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టెక్కలి, నందిగాం, కోటబొమ్మాలి, సంతబొమ్మాలి మండలాల ఎంపీపీలు, జడ్పిటిసి సభ్యులు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు జిల్లా పార్టీ నాయకులు, నియోజకవర్గ మండల అనుబంధం భాగాల అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పదోతరగతి పరీక్షలకు ఈ నెల 15న హాజరయ్యే విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి మంచిగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రముఖ సామాజిక, వ్యాపార వేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. లావేరులోని అదపాక, తామాడ, ఎచ్చెర్లలోని ఎస్ ఎస్ ఆర్ పురం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష అట్టలతో పాటు పరీక్ష సామగ్రిని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవితకు పదో తరగతి పునాది వంటిదన్నారు. ఇక్కడ ఉత్తమ మార్కులతో ప్రతిభ చాటితే ఉన్నత చదువులకు బాటలు వేసుకోవచ్చునని సూచించారు. మంచి మార్కులతో ఉత్తమ లక్ష్యాలను సాధించి మీమీ తల్లిదండ్రులకు, పాఠశాలలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్, షార్ప్ నర్స్, ఎరైజర్స్, స్కేల్స్, హాల్‌టికెట్ పౌచ్‌లు పిల్లలకు అందించారు. ప్రతీ ఏటా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేయడం ఆనవాయితీగా వస్తోందని, అదే మాదిరిగా ఈ ఏడాది కూడా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అందజేస్తామని వివరించారు. సూర శ్రీనివాసరావు చేస్తున్న సేవ పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలుపుతున్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు

రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు కాంతారావు

విశాలాంధ్ర - పాతపట్నం : విధి నిర్వహణలో అలసత్వంవహిస్తే ఉపేక్షించేది లేదు, పోషక విలువలతో కూడిన్న ఆహారాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు బి కాంతారావు అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం పాతపట్నం మండలం మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్లు (ఎండీయూ) వాహనాన్ని, అంగన్వాడీ కేంద్రాన్ని, ప్రభుత్వం పాఠశాలలు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు పర్యటనలో ముందుగా పాతపట్నం మండలం బూరగాం లో రేషన్ షాప్, ఎండియు వాహనాన్ని, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి సంబందిత రికార్డుల నిర్వహణ పై అసంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వం ఉన్నత పాఠశాలను సందర్శించి వారికి అందజేస్తున్న మధ్యాహ్న భోజన వంటకాల నాణ్యతను పరిశీలించి విద్యార్థినిలతో ముచ్చటిస్తూ ప్రతీ రోజు అందజేస్తున్న ఆహారం పై ఆరా తీశారు పాఠశాలలో పిల్లలకు మధ్యాన్నం అందజేస్తున్న ఆహారం రుచికరంగా లేకపోవడంపై, అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న సంబందిత రికార్డుల నిర్వహణ పై అసంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు బి కాంతారావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూను సక్రమంగా అమలు చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సనపల కిరణ్ కుమార్, సిఎస్డిటి ప్రసాద్ రావు, చక్రవర్తి, ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యం శా, తూనికలు కొలతలు శాఖ, ఎండియూ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రౌతు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 10 వ తరగతి పరీక్షలకు 28,984 మంది విద్యార్థులు

విశాలాంధ్ర - పొందూరు : శ్రీకాకుళం జిల్లాలో ఎంతో ఘటిష్టత్మకంగా ఈనెల 17 వ తేదీనుంచి జరుగనున్న 10వ తరగతి పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 28,984 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరుకా నున్నట్లు జిల్లా విద్యాశాకాధికారి తిరుమల చైతన్య తెలిపారు. మండలకేం ద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పాఠశాల సముదాయాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడారు. పరీక్షల నిర్వహణకు పరీక్షాకేంద్రాలలో పగడ్బందీ ఏర్పాట్లు చేసామన్నారు. వేసవి పరిస్థితుల దృష్ట్యా ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 10 వ తరగతి పరీక్షలు నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 149 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షాకేంద్రాలలో కీలకమైన చీఫ్ సూరింటెండెంట్, డిపార్టమెంటల్ అధికారి, సిట్టింగ్స్టట్లను ఇప్పటికే నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 6 పరీక్షకేంద్రాలలో సీసీ కెమేరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఓపెన్ స్కూల్ విద్యాకు సంబంధించి 10 పరీక్షలకు ఏర్పాట్లు జిల్లాలో ఓపెన్ స్కూల్ విదానం లో జరుగనున్న 10 వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు చేయడం జరిందన్నారు. ఈ ఓపెన్ స్కూల్ 10 వ తరగతి పరీక్షలకు జిల్లాలో 807 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవు తున్నారని చెప్పారు. ఈ పరీక్షల నిర్వహణకు జిల్లాలో 8 పరీక్షాకేంద్రాలు ఏర్పాటు చేసా మన్నారు. పరీక్షలకు విద్యార్థులు సకాలంలో పరీక్షాకేంద్రాలకు చేరుకోవాలని విద్యార్థులకు డీఈవో సూచించారు.

సేవలతో ఆత్మసంతృప్తి : ప్రముఖ వైద్యురాలు లైన్ డాక్టర్ పైడి సింధూర

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : సేవలతో ఆత్మ సంతృప్తి కలుగుతుందని అందులో ఉండే అంతర ఆనందానికి విలువకట్టలేమని ప్రముఖ వైద్యురాలు లైన్ డాక్టర్ పైడి సింధూర అన్నారు. శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల మండలం, అల్లినగరానికి గ్రామా నికి చెందిన గేదెల చిన్నా రావు అనే నిస్సహాయ వికలాంగునకు చక్రాల కుర్చీతోపాటు మూడు నెలలకు సరిపడే నిత్యావసర సరుకులను స్థానిక సింధూర హాస్పిటల్ ప్రాంగణంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారావు గత కొంతకాలం క్రిందట జరిగిన ప్రమాదంలో రెండు కాళ్ళను పోగొట్టుకొని నిస్సాహాయునిగా మారి జీవనం కొనసాగిస్తున్నారని, ఈ రోజు పాలకొండకు చెందిన కొవగాన వాసు అండగా నిలిచి మూడు చక్రాల కుర్చీని అందించారన్నారు. శ్రీకాకుళానికి చెందిన సుసరాపు శ్రీలత మూడు నెలలకు సరిపడే నిత్యావసర సరుకులను అందించి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారన్నారు. ఆపదలో ఉండే వారిని ఆదుకోవటం అందరి బాధ్యతని, ప్రతి రోజు ఏదో ఒక సేవలో ఉంటున్న నంది ఉమాశంకర్ కు అభినందనాలన్నారు. అల్లినగరానికి చెందిన అల్లంశెట్టి సంతోష్ వీరి కుటుంబ దీనస్థితిని, రెడ్ క్రాస్ ప్రతినిధి నంది ఉమా శంకర్ కు తెలపగా స్పందించిన ఉమా, తమ ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ మిత్రబృందం అందించిన సహకారంతో వీరి కుటుంబానికి అండగా నిలిచామని, వీరి కుటుంబానికి అండగా ఉండాలనుకునేవారు ఫోన్ పే (9949900427) ద్వారా సహాయమందించాలన్నారు. అనంతరం బాధితుడు దాతలైన కొవగాన వాసు, సుసరాపు. శ్రీలతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, నిర్వాహకుడు అల్లంశెట్టి సంతోష్, దాతలు కొవగాన వాసు, మిత్రుడు కొవగాన శంకర్రావు, ఉర్లం శివతేజ, రెడ్ క్రాస్ ప్రతినిధులు నంది ఉమాశంకర్, బి.జగదీష్, పొదుగు చరణ్ పాల్గొన్నారు.

ఈ నెల 19 న మార్కెట్ ఆశీలు వేలం పాట

విశాలాంధ్ర - హిరమండలం : ఈ నెల 19 వ తేది బుధవారం ఉదయం 11 గంటల నుండి 1 గంట వరకు హిర మండలం మేజర్ పంచాయతీ కార్యాలయం లో మార్కెట్ ఆశీలు వసూల్ వేలం పాట నిర్వహించబడునని హిర మండలం పంచాయతీ కార్యనిర్వహణఅధికారి డి వర కార్తీక్ విలేకరులకు బుధవారం తెలిపారు. ల వేలం పాటలో పాల్గొన దలచినవారు రూ 1.30 లక్షలు దరా వత్తు చెల్లించి పాల్గొనాలని లేదా 30 వేల రూపాయలు 1 లక్షరూపాయలు కు సాల్వెన్ సర్టిఫికెట్ ఈటివి ఆర్డీ ద్వారా పొందికూడా ఆశీల వేలం పాట లో పాల్గొనా లని ఈఓ కార్తీక్ కోరారు.

సీ, డీ గ్రేడ్లు పిల్లల పట్ల శ్రద్ధతీసుకోవాలి

విశాలాంధ్ర - కవిటి : పాఠశాలల్లో చదవులో వెనుకబడి సీ,డీ గ్రేడ్ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారిని ఏ, బీ గ్రేడ్లకు వచ్చే విధంగా చేయాలని ఎంఈవో ధనుంజయ మజ్జి అన్నారు. ఈ మేరకు బుధవారం బొరివంకలోని స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులతో మా ట్లాడారు. ముఖ్యంగా అన్ని తరగతుల సిలబస్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్ సనపల. రామకృష్ణ, హెచ్ఎంలు ఎంవి రమణమూర్తి, ఆర్ఎస్ఎం తనూజ, డీఆర్పీలు జానకిరావు, జగన్, సీఆర్పీ బి.తులసి పాల్గొన్నారు.

ప్రధాన కార్యదర్శిగా రవికుమార్

విశాలాంధ్ర - సోంపేట : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బారువ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ బి.రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడలోని రాష్ట్ర ఎన్‌జీఓ హోంలో బుధవారం ఎన్నికలు జరిగాయి. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రవికుమార్‌ను రాష్ట్ర యూనియన్ నేతలు, సభ్యులు అభినందించారు.

పొందూరు హైస్కూల్‌కు లక్ష విలువ చేసే ప్రొజెక్టర్ బహుకరణ

విశాలాంధ్ర - పొందూరు : విద్యాభివృద్ధిలో దినదినాభివృద్ధి పొందుతున్న పొందూరు హై స్కూల్లో స్మార్ట్ క్లాస్ రూమ్ కొరకు అవసరమైన లక్ష రూపాయలు విలువ చేసే ప్రొజెక్టర్,లాప్టాప్, స్క్రీన్,స్పీకర్లను బెజ్జిపురం యూత్ క్లబ్ స్వచ్ఛంద సేవా సంస్థ సౌజన్యంతో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ తిరుమల చైతన్య చేతుల మీదుగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.వెంకట్రావుకి అంద జేశారు. ముందుగా స్మార్ట్ క్లాస్ రూమ్ ను డీఈవో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బెజ్జిపురం యూత్ క్లబ్ స్వచ్ఛంద సేవా సంస్థ అయిన ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ బెంగళూరు వారి సహకారంతో ఎడ్యుకేషన్ అభివృద్ధికి తనదైన శైలిలో ప్రోత్సాహవించడం అభినందనీయమైన దన్నారు. జిల్లాకే ఆదర్శవంతంగా నిలిచిన ఇటువంటి స్వచ్ఛంద సేవా సంఘాలు సేవా భావంతో విద్యాభివృద్ధి బలోపేతానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ టు పట్నాన రాజారావు, హై స్కూలు ఉపాధ్యాయ సిబ్బంది, బెజ్జిపురం యూత్ క్లబ్ కమ్యూనిటీ నిర్వాహకులు కాళ్ళశ్రావణి,అప్పలనాయుడు లతోపాటు స్మార్ట్ క్లాస్ రూమ్ ఇంచార్జ్ కోసెర్ ఈశ్వరరావు పాల్గొన్నారు.

త్రాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలి : ఎంపీడీఓ లక్ష్మీ బాయ్

విశాలాంధ్ర - టెక్కలి : వేసవి దృష్టిలో ఉంచుకొని పట్నంలో గాని, గ్రామాలలో గాని త్రాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ సిహెచ్ లక్ష్మీబాయి అన్నారు. మండలంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై పంచాయతీ కార్య దర్శులతో బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి వనరులు, సమస్యలపై అధికారులకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు సమస్య ప్రజలకు ఎక్కడా తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. పై ప్రాంతాలలో ఎక్కడైనా త్రాగునీరు అందక ఇబ్బందిపడినట్లు తెలిస్తే వెంటనే త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎఈ పి మోహన్, ఈవోపీఆర్డి కే సింహాద్రి, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియెట్‌కు ధరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట ఆదర్శ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియెట్‌లో చేరేందుకు అర్హులైన విద్యార్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చిన్నాజీవర్మ ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నుంచి వచ్చిన సూచనల మేరకు ప్రిన్సిపాల్ చిన్నాజీవర్మ ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపులల్లో చేరేందుకు ఈ నెల 17 నుంచి మే 22లోగా ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు సోంపేట ఆదర్శ పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

నూతన పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర - టెక్కలి : ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల సిఎస్ఈ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు రమేష్ బండారు, జి.విజయ్ కుమార్, రాజేష్ బుంగా,మొదలవలస వరలక్ష్మిలు నూతనంగా రచించిన ది పవర్ ఆఫ్ డేటా ఎ గైడ్ టు డేటా బేస్ మేనేజ్మెంట్ సిస్టమ్స్ అనే పుస్తకాన్ని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి.నాగేశ్వరరావు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తకం ఆవశ్యకతను డైరెక్టర్ వివరిస్తూ బిటెక్, డిగ్రీ, కోర్సుల్లో విద్యాభ్యాసం చేస్తున్న అన్ని విభాగాల విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ పుస్తకావిష్కరణలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, సిఎస్ఈ హెచ్‌డి డాక్టర్ వై. రమేష్ పాల్గొని విద్యార్థులకు అవసరమైన మరిన్ని పుస్తకాలు రచించాలని రచయితలు రమేష్ బండారు, జి.విజయ్ కుమార్, రాజేష్ బుంగా, మొదలవలస వరలక్ష్మిలను అభినందించారు.

ఆదివాసీలకు విలువ ఆధారిత శిక్షణలు తరచూ అందించాలి

నాబార్డ్ డీడియం దినేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - ఆమదాలవలస : మన్యం సహజ ఉత్పత్తిదారుల కంపెనీ ద్వారా ఆదివా సీలకు విలువ ఆధారిత శిక్షణలను తరచూ అందించాలని నాబార్డ్ డీడీఎం దినేష్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఆర్ట్స్ సంస్థ నిర్వహిస్తున్న మహిళా సాధి కార వారోత్సవాల్లో భాగంగా మన్యం సహజ ఎఫ్ పి ఓ పనిచేస్తున్న సీతంపేట మండలం లోని నౌగుడా గ్రామం లో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆ ర్ట్స్ సంస్థ నాబార్డ్ సహకారము తో ఎర్పాడి న మన్యం సహజ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ ద్వార ఆదివాసీ ప్రాంతాలలో ఉత్పత్తుల కొనుగోలు, అమ్మకం, విలువ ఆధార శిక్షణ ఇచ్చి ఉత్పత్తులకు ఎక్కువ ధర వచ్చే లాగ చేసి ఆదివాసీ రైతులను అర్థికం గా మరింత బలోపేతం చేసేలాగా కృషి చేస్తున్నారు. మహిళలు అంతా అన్ని రంగాలలో రాణించాలని దినేష్ కుమార్ రెడ్డి తెలియచేశారు. ఎంపీడీవో గీతాంజలి మాట్లాడు తు మహిళలు అన్నీ రంగాలలో ముందర ఉండండి సమాజానికి ఒక ఉదాహరణ గా నిలవాలి అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో హెడ్ అఫ్ ఆర్ట్స్ ఎన్ లక్ష్మీనారాయణ, సీనియర్ సైంటిస్ట్ హెచ్ఆర్ఎస్ డాక్టర్ టీ రాజశేఖర్, సీనియర్ సైంటిస్ట్ డాక్టర్.అనూష, వెలుగు ఏపీఎం పార్వతి, వాషన్ పాత్రో, ఎఫ్‌పిఓ సమన్వయకర్త ఎన్ అనూప్, సీఈఓ బి.శంకరరావు, బిఓడి వరహాలమ్మ, మహిళా రైతులు పాల్గొన్నారు. ఆదర్శం గా నిలిచిన మహిళల్కు నారీ శక్తి పురస్కారం తో సన్మానించి, కార్యక్రమానికి వచ్చిన మహిళకు ఆటలు ఆడించి బహుమతులు అందించారు.

రేఖా సంఖ్య నెం. 02/2025 తేది: 5-3-2025 గ్రామ పంచాయతీ కార్యాలయం, మందస

బహిరంగ వేలం ప్రకటన

శ్రీకాకుళం జిల్లా మందస మండలం మందస గ్రామ పంచాయతీ యొక్క ఈ దిగువ షెడ్యూల్‌లో సుదహరించిన గుత్తలు 2025-26 సంవత్సరానికి ఆశీల్లు వసూలు చేసుకునే గుత్త హక్కు కోరకు తేది:15-3-2025 ది శనివారం ఉ. గం.11.00 ని.ల నుండి మందస గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఈ దిగువ సంతకందారునిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలంపాట నిర్వహించబడును. సదరు పాటలో పాల్గొనదలిచిన వారు ఈ దిగువ షెడ్యూల్‌లో గుత్తలకు ఎదురుగా తెలిపిన ప్రథమ ధరావత్తు పాట సమయమునకు ముందుగా చెల్లించి పాటలో పాల్గొనవలెను.

వ.నెం	గుత్త వివరములు	ప్రథమ ధరావత్తు పైకం	మోతుబరి సర్టిఫికెట్ విలువ	మోతుబరి సర్టిఫికెట్ లేని యెడల చెల్లించవలసిన అదనపు ధరావత్తు
1	రోజువారి మార్కెట్, వారపుసంత మరియు బస్సు మరియు కార్లు స్టాండు	10,000/-	1,00,000/-	50,000/-

01. పంచాయతీ ఎటువంటి బకాయిలు ఉన్నవారు వేలంపాటలో పాల్గొనుటకు అనర్హులు
02. పాట కాయపడిన వారు నిర్ణీత ఎన్‌జే స్టాంపుపై అగ్రిమెంట్ రాయించి ఇవ్వవలెను.
03. పాట కాయపడిన గుత్తదారుడు పాట మొత్తం సొమ్ములో 1/4 వంతు పైకం ఉత్తర్వులు ఇచ్చిన రెండు దినములలో చెల్లించవలసి ఉండును.
04. బహిరంగ వేలం పాటల యొక్క పూర్తి వివరముల కొరకు గ్రామ పంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చు.
05. కారణం తెలపకనే వేలంపాటలను వాయిదా వేయుటకు మరియు తిరిగి నిర్వహించుటకు ఈ దిగువసంతకందారుని పూర్తి అధికారం కలదు.

పంచాయతీ కార్యదర్శి
కార్యనిర్వహణాధికారి, గ్రామ పంచాయతీ మందస

కార్యదర్శులపై పనిభారం తగ్గించాలి

విశాలాంధ్ర-కవిటి: పంచాయతీ కార్యదర్శుల అధిక పనిభారం, ఒత్తిడితో ఇబ్బందులు పడుతున్నామని మాపై పని భారం తగ్గించాలని కోరుతూ బుధవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డికి, ఈవోపీఆర్డీ శివాజీ పాణిగ్రహికు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యదర్శులకు వివిధ రకాల సర్వేలు, ప్రభుత్వ నిర్దేశిత కార్యక్రమాలు వలన సెలవుదినాలు కూడా వాడుకోలేక అవస్థలు పడుతున్నామని, ఇటు సచివాలయ బాధ్యతలు, పంచాయతీల బాధ్యతలు, కార్యక్రమాలు ప్రతీ రోజు నిర్వహిస్తున్నామని, ఇప్పటికైనా పనిభారం తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి

విశాలాంధ్ర - మందస: 40 ఏళ్ళు దాటిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని మందస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేత్ర వైద్య నిపుణులు రోణంకి వెంకటరమణ అన్నారు. బుధవారం ప్రపంచ గ్లకోమా వారోత్సవాలు సందర్భంగా ఈ నెల 9వ తేది నుంచి 15 వరకు గ్లకోమా వ్యాధి (నీటి కాసులు వ్యాధి)పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. దీనిలో భాగంగా బుధవారం మండలం నారాయణ పురం, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో, గ్లకోమావ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. 40 సంవత్సరాల దాటిన వారు, కంటి పరీక్షలు చేయించు కోవాలని,ఈ వ్యాధిలో కంటి నాడి పై ఒత్తిడి వలన, క్రమేణా చూపు మందగిస్తుందన్నారు. గ్లకోమా ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలు కనబడవని, హై బిపి ఉన్నవారు, మైపియా ఉన్నవారు, షుగర్ వ్యాది ఉన్నవారు, ఇంటిలో ఇది వరకు గ్లకోమా వ్యాది ఉన్నవారు.. తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించు కోవలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎం ఎల్ హెచ్ పి ఎస్.ప్రవల్లిక, హెల్త్ సెక్రటరీ, జి. ప్రసన్న, ఆశ జి.పార్వతి, మహాలక్ష్మి పాల్గొన్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో యువత పోరు

విశాలాంధ్ర - కొత్తూరు: మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పాతపట్నం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రెడ్డి శాంతమ్మ పిలుపుమేరకు కొత్తూరు మండలం నుండి వివిధ హెూదాలో నాయకులు బుధవారం వైయస్సార్సీపి ఆధ్వర్యంలో విద్యార్థులకు యువత పోరు కార్యక్రమం శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ ఆఫీస్ దగ్గర నిరసనసగా ధర్నా చేశారు . యువతకి నిరుద్యోగ భృతి తక్షణమే ఇవ్వాలని, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని, యువతకి ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే బకాయిలు ఇవ్వాలని, మెడికల్ కాలేజల ప్రైవేటీకరణ ఉపసహరించుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థి దశలోనే లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: విద్యార్థి దశలోనే లక్ష్యాలను ఏర్పరచుకోవాలని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బమ్మిడి లక్ష్మీపతి అన్నారు. బుధవారం నగరంపల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదవాలి అన్నారు. పరీక్షలు సమయంలో సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థి దశను అలక్ష్యం చేస్తే ఆ ప్రభావం జీవితాంతం ఉంటుందని గుర్తుంచుకోవాలని సూచించారు. పరీక్షలు బాగా రాయాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన మెటీరియల్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అదేవిధంగా ఉపాధ్యాయుడు కణితి సూర్యనారాయణ ఆలపించిన సత్య హరిశ్చంద్ర పద్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కేశవరావు, ఎంపీటీసీ ప్రతినిధి బమ్మిడి మోహనరావు, నీటి సంఘాల అధ్యక్షుడు దువ్వాడ అప్పారావు, ఉపసర్పంచ్ వెదుళ్ల వెంకచరావు, మాజీ ఉపసర్పంచ్ సనపల చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

రెండున్నర పుస్తెలతాడు చోరి

విశాలాంధ్ర-పలాస: ద్విచక్ర వాహనంపై ఇంటికి దిగబెడతానని నమ్మబలికి గుర్తు తెలియని వ్యక్తి వెంట వెళుతున్న మహిళ మెడలో ఉన్న రెండున్నర తులాల బంగారు గొలుసులు చోరీ చేసిన సంఘటన బుధవారం నమస్తే పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ లో జరిగింది. కోసంగిపురంలో నివాసం ఉంటున్న దుంపల యశోద ఇంటికి వెళ్లే సమయంలో గుర్తు తెలియని వ్యక్తి స్కూటీపై ఇంటికి దిగబెడతానని నమ్మబలికి ఆమె మెడలో ఉన్న రెండున్నర తులాల బంగారం పుస్తెలతాడును చోరీ చేసి పరారీ అయ్యాడని యశోధ కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదులోని వివరాలు పోలీసుల కథనం మేరకు కొసంగిపురంలో భర్త అప్పన్నతో నివాసం ఉంటున్న యశోద తన భర్తకు కిడ్నీలు పాడవడంతో ఈ నెల 11వ తేది కిడ్ని ఆసుపత్రిలో చేర్పించి 12వ తేది ఉదయం 6.30 సమయంలో బట్టలు తెచ్చుకోవడానికి ఇంటికి వెళ్లే క్రమంలో పాత జాతీయ రహదారిలో నడిచి వెళుతుండగా గుర్తు తెలియని వ్యక్తి ఎక్కడకు వెళతావని అడిగి ఆయన స్కూటీపై ఎక్కించుకొని ఇంటిలో దింపుతానని నమ్మబలికి కోసంగిపురం వైపు వెళ్లకుండా శివాలయం వద్ద ఉన్న మట్టిరోడ్డుకు తీసుకు వెళ్లి తనను బెదిరించి తన మెడలో ఉన్న రెండున్నర తులాల పుస్తెలతాడు చోరీ చేసి పరారీ అయ్యాడని, అనంతరం తమ బంధువులకు విషయం తెలిపి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. గుర్తు తెలియని వ్యక్తి హెల్మెట్ ధరించలేదని చూసి గుర్తు పట్టగలనని యశోధలో ఫిర్యాదులో పేర్కొనడంతో పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

పని భారంతో సతమతం: ఎంపీడీఓకు వినతి

విశాలాంధ్ర-సోంపేట: పంచాయతీరాజ్ విభాగంలో పని చేస్తున్న వివిధ కేటగిరిల ఉద్యోగులకు ఇటీవల కాలంలో అప్పగించిన సర్వే పనులతో విపరీతమైన పనిభారం పెరిగి తీవ్రంగా సతమతమవుతున్నారు. పిఫోర్ సర్వేతో పాటు ఇతరత్రా సర్వేలను పంచాయతీలకు అప్పగించడంతో అందుకు అవసరమైన సిబ్బంది కూడా పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఉన్నతాధికారుల నుంచి తీవ్ర ఒత్తిడి ఎదురౌతుంది. దీంతో పంచాయతీ కార్యదర్శులు ఏకమై బుధవారం సోంపేట ఎంపీడీఓ ఈశ్వరమ్మకు పనిభారం తగ్గించాలని వినతిపత్రం అందజేశారు. క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను ఏకరువు పెట్టారు. అతి వేగంగా పూర్తి చేయాలన్న ఉన్నతాధికారుల ఆలోచనలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో పరిస్థితులు లేవని వివరించారు. ఆన్లైన్ విధానంలో చేపట్టాల్సిన వివిధ సర్వేలకు గాను గ్రామీణ ప్రాంతాల్లో అనేక చోట్ల నెట్వర్క్ సమస్యలు ఎదురౌతున్నాయని చాలా మంది గ్రామీణులు సిబ్బందికి అందుబాటులో ఉండడం లేదని, అందుబాటులో ఉన్నా ఓటిపి నమోదు చేయుటకు ఫోన్లు కూడా అందుబాటులో ఉండవని అన్నింటికి మించి సచివాలయాల్లో ఉన్న అతి తక్కువ సిబ్బందితో అతి వేగంగా సర్వేలు నిర్వహించడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి సమస్యలను తీసుకు వెళ్తానని ఎంపీడీఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఈఓఆర్డి శాంతకుమారి, బారువ ఈఓ లక్ష్మణమూర్తి, అనేక పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కాశీబుగ్గ: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం వైసిపి కార్యాలయం ప్రగతిభవన్ వద్ద మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పార్టీ నాయకులు, కార్యకర్తలుతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. అనంతరం వైఎస్ఆర్ స్కేర్ వద్ద ఉన్న వైఎస్ రాజశేఖరెడ్డి విగ్రహం వద్దకు చేరుకొని రాజశేఖర్రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వర్ధిల్లాలి, వర్ధిల్లాలి వైఎస్ఆర్ పార్టీ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పట్టణ అధ్యక్షుడు శిష్టు గోపి, మండల అధ్యక్షులు దువ్వాడ రవికుమార్, గొండు మోహన్, అంబటి ఆనంద్, పవల ప్రసాద్, బెల్లాల శ్రీను, కొర్ల మురళి, బిమ్మిడి దుర్యోధన్, మార్పు యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కౌన్సిలర్లు గైర్హాజర్.. కోరం లేక మున్సిపల్ బడ్జెట్ సమావేశం వాయిదా..!

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపల్ పాలకవర్గంలో సభ్యులుగా ఉన్న వైకాపా కౌన్సిలర్లు గైర్హాజర్ కావడంతో మున్సిపల్ బడ్జెట్ సమావేశం ముచ్చటగా మూడవ సారి వాయిదా పడింది.బుధవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వైకాపా కౌన్సిలర్లు దుమ్మా కొట్టడం, కేవలం 12 మంది సభ్యులు మాత్రమే సమావేశానికి హాజరుకావడంతో కోరం లేని పరిస్థితులలో చైర్మన్ బల్ల గిరిబాబు సమావేశాన్ని వాయిదా వేస్తున్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ సమావేశం జనవరి, ఫిబ్రవరి నెలలో నిర్వహించినప్పటికీ అప్పుడు ఎన్నికల కోడ్ ఉన్నందున వాయిదా వేయాల్సి వచ్చిందన్నారు. బుధవారం సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ కోరంకు 17 మంది సభ్యులు హాజరు ఉండాల్సి ఉండగా 12 మంది సభ్యులు హాజరుకావడంతో సభ నిబంధనల మేరకు వాయిదా వేయడం జరిగిందన్నారు. వరుసగా ఒక అంశంపై మూడు సార్లు సమావేశం వాయిదా పడిన సందర్భంలో ఈ వ్యవహారం జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు వద్దకు వెళుతుందని, ఈ అంశంపై ఉన్నతాధికారులు నిర్ణయం మేరకు నిర్ణయం తీసుకోవడం జురుగుతుందని ప్రకటించారు. ఈ సమావేశంలో కమీషనర్ ఎన్.రామారావు, సభ్యులు దువ్వాడ శ్రీకాంత్, గురిటి సూర్యనారాయణ, తంగుడు ఆశాలత, జోగ త్రివేణి, డిక్కల ఆనందరావు, సవర సోమేశ్వరరావు, బల్ల రేవతి, తదితరులు పాల్గొన్నారు.

మంచి జీవన శైలి ద్వారా మూత్రపిండాల వ్యాధి దూరం

విశాలాంధ్ర-మందస: మంచి జీవన శైలి ద్వారా మూత్రపిండాల వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చని మండలం హరిపురం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. యు. స్వరాజ్ లక్ష్మి అన్నారు. ప్రపంచ మూత్రపిండాల వారోత్సవాలలో భాగంగా బుధవారం హరిపురం సి.హెచ్.సి లో అపోలో డయాలసిస్ ఆధ్వర్యంలో మూత్రపిండాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూత్రపిండాల వ్యాధి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరాన్ని బట్టి ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్త పరీక్షలు నిర్వహించు కోవాలన్నారు. హరిపురం సిహెచ్ లో అందుబాటులో ఉన్న డయాలసిస్ పేషెంట్ల కొరకు సి.కే.డి మందులు అందుబాటులో ఉన్నాయని, అవసరమైన వారు ఉపయోగించు కోవాలన్నారు. అపోలో డయాలసిస్ మెడికల్ అధికారి డా. వి బ్రహ్మర్షి మాట్లాడుతూ మంచి ఆహార పదార్థాలు అలవాట్ల వలన మూత్రపిండాల వ్యాధి సమస్య నుండి దూరంగా ఉండవచ్చని అన్నారు. డయాలసిస్ సెంటర్ మేనేజర్ అనిల్ స్వరూప్ మాట్లాడుతూ షుగర్, బీపీ తగిన మోతాదులో ఉంచుకోవాలని, ప్రతి ఆరు నెలలకు కిడ్నీ పరీక్షలు చేసుకుని వైద్యుల సలహా మేరకు నొప్పి నివారణ మందులను తీసుకోవాలన్నారు. మద్యం, ధూమపానం వంటి చెడు అలవాటులకు దూరంగా ఉండడం ద్వారా మూత్రపిండాల వ్యాధి బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డయాలసిస్ స్టాఫ్ నర్స్ పైల.రేఖ, ఆసుపత్రి వైద్య సిబ్బంది, అపోలో డయాలసిస్ క్లీనింగ్ స్టాఫ్ నర్సులు హిమకళ్యాణి, దివ్య, ప్రియ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణా టీకాలు తప్పనిసరి

విశాలాంధ్ర-మందస: పాడి పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని మందస మరియు హరిపురం పశువైద్యాధికారులు డా. దువ్వాడ శ్రీకాంత్, డా కిల్లి ఉమాభారతిలు అన్నారు. బుధవారం జాతీయ పశు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా పశు వులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పశువులకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. పాడి పశు వులలో గాలి కుంటువ్యాధి అత్యంత ప్రమాదకరమని కనుక పాడి రైతులు ఈ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండి ఈ నెల 1 వతేది నుండి 30 వ తేది వరకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా వేస్తున్న గాలికుంటువ్యాధి నివారణా టీకాలను తప్పనిసరిగా తమ పశు వులకు వేయించుకోవాలని సూచించారు. ఈ వ్యాధి వైరస్ వల్ల సోకుతుందని, ఇది అంటువ్యాధి కనుక ఒక పశువు నుండి మరో పశువుకు కలుషిత నీరు, మేత వలన సోకుతుందని తెలిపారు. వ్యాధి బారిన పడిన పశువు తీవ్ర జ్వరం తో బాధపడుటుంటుందని, నోటిలో మరియు కాళ్ళ గిట్టల మధ్య పుండ్లు ఏర్పడతాయని తెలిపారు. నోటి నుండి తీగలు మాదిరి చొంగ కారుతూ తిండి మాని నీరసిస్తాయని,వ్యాధి బారిన పడిన పశువులలో పాల దిగుబడి తగ్గడం, చూడి పశువులు ఈసుకుపోవడం, పని సామర్థ్యం తగ్గడం వంటి సమస్యలు వస్తాయన్నారు. వ్యాధి సోకిన తరువాత వైద్యం ఆలస్యం చేస్తే పశువులు చనిపోయి రైతుకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లుతుందని తెలిపారు. మండలంలో గల అన్ని గ్రామాలలో ఈ వ్యాధి రాకుండా వ్యాధి నివారణ టీకాలను ఉచితంగా వేస్తున్నామని కనుక పాడి రైతులు ఈ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉంటూ, పశు సంవర్ధకశాఖ సిబ్బంది ద్వారా వేస్తున్న ఈ టీకాలను వినియోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది దర్మేంద్ర, బాలకృష్ణ, శ్రీను, సంతోషి, కళ్యాణ్, లక్ష్మి, హరికృష్ణ , నేతాజీ, పార్వతి, రాజ్యలక్ష్మి, మురళి, ఇంతియాజ్, ఉమా, నిత్యనందం మరియు పాడిరైతులు పాల్గొన్నారు.

న్యాయం చేయండి లేకుంటే ఆత్మహత్యలే శరణ్యం

- చిట్స్ మోసానికి యువకుడు బలి
- బాధిత తల్లిదండ్రులు ఆందోళన

విశాలాంధ్ర-ఆమదాలవలస: షీట్స్, ఫైనాన్స్ వ్యాపారి మోసానికి యువకుడు పొన్నాడ సురేష్ ఆత్మహత్య చేసుకుంటే తల్లిదం డ్రులు పెంచే దిక్కు లేక ఆందోళన చెందుతున్నారు. మండలంలోని శ్రీహరిపురం గ్రామానికి చెందిన పొన్నాడ రమణ దంపతులు బుధవారం విలేకరుల వద్ద రో ధించారు. చిట్ఫండ్ మోసాలు బారిన ఏ ఒక్కరూ పడ రాదని అలా జరిగితే మా కుటుంబ పరిస్థితి వస్తుందని వారు అన్నారు. వీరి బారిన పడి ఎన్నో కుటుంబాలు నాశనం అయ్యాయని అన్నారు. 2016లో చౌదరి అప్పలనాయుడు చిట్ఫండ్ వ్యాపారం పేరిట కొంత మొత్తాన్ని కట్టించుకుని తమకు ఆ మొత్తాన్ని అందించ కుండానే ప్రాంసరీ నోట్లపై సంతకాలు తీసుకుని మమ్మ లను కోర్టుకు బుడుమూరు వరద గోవిందరాజులు పేరిట తిప్పించారు. మాకు ఆధారంగా ఉన్న ఇంటిని అటాచ్మెంట్ చేశారంటూ 20 రోజుల క్రితం శనివారం చౌదరి అప్పలనాయుడు, బోడిగి రమణ బుడుమూరు వరద గోవిందరాజులు ఇంటి మీదికి వచ్చి నానా దు ర్భాషలాడి మమ్మలను కరెంటు స్తంభానికి కట్టి ఇంటిని వేలం వేస్తామంటూ బెదిరించడంతో నా కుమారుడు సురేష్ గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మా కుటుంబానికి ఆధారమైన వారసుడు రెండు రోజు లపాటు మృత్యువుతో పోరాడి మృతి చెందటం మా మనసులను దహించి వేసిందని వాపోయారు.

మా కుమారుడు చనిపోయి 20 రోజులు గడుస్తున్న బాధి తులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని కనీసం మాకు న్యాయం జరగలేదని రోదించారు. జిల్లా ఎస్పీ గ్రీవెన్స్ లో మాకు జరిగిన అన్యాయాన్ని వివరించా మని తెలిపారు. ఆ ముగ్గురు పైన చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని లేకుంటే ఆత్మహత్యలే శరణ్యమని ఆందోళన చెందారు. ఒక్క గాన ఒక్క కొడుకు ఆదుకుంటాడని అనుకునే సమయంలో అందనంత లోకాలకు వెళ్లిపోయాడని రోహించారు. అధికారులు అందరూ తమకు న్యాయం చేయాలని లేకుంటే తనయుడు లేని తాము మృతదేహాలతో సమానమేనని ఆవేదన చెందారు. ఈ విషయమై ఆముదాలవలస పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మంచినీటి సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర-కవిటి: ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ ఆదేశాల మేరకు కవిటి మండలంలోని మత్స్యకార గ్రామాలైన చిన్నకర్రివానిపాలెం, బట్టివానిపాలెం గ్రామాల్లో తీవ్ర మంచినీటి సమస్య ఉందని దాన్ని వెంటనే పరిష్కరించాలని కోరుతూ శ్రీకాకుళంలోని డీపీవో భారతి సౌజన్యకు కవిటి మండల నాయకులు వైస్ఎంపిపి పూడి నేతాజీ అనుమతితో సర్పంచ్ పూడి వరప్రసాద్, ఉప సర్పంచ్ భూషరాజు కులాధికారి కర్రి లచ్చయ్య, ఏ. అప్పన్న తదిరులు వినతి పత్రం అందజేశారు. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.

హామీలను విస్మరిస్తున్న కూటమి ప్రభుత్వం

- ఫీజు బకాయిలు తక్షణమే చెల్లించాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. వైసీపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు యువత పోరు కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, ఎమ్మెల్సీ నర్తు రామారావు, జెడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు రెడ్డి శాంతి, గొర్లె కిరణ్కుమార్, టెక్కలి, ఆమదాలవలస నియోజకవర్గ ఇన్చార్జిలు పేరాడ తిలక్, చింతాడ రవికుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని పూలే పార్కు నుంచి కలెక్టరేట్కు చేరుకుని కలెక్టర్ కార్యాలయంలో డీఆర్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థులను నిమ్మించి మోసం చేసిందన్నారు. కూటమి పది నెలల పాలనలో అన్ని వర్గాల వారిని ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫీజు బకాయిలు 3,900కోట్లు ఉంటే రాష్ట్ర బడ్జెట్లో కేవలం రూ.2,600కోట్లు కేటాయించి విద్యార్థులు, యువతకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. నిరుద్యోగ భృతి మాటే ఎత్తడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజల పక్షాన వైసీపీ నిరంతరం పోరాడుతూనే ఉందని వారు తెలిపారు.

వైసిపి పార్టీ ఆవిర్భావ వేడుకలు

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ సంక్షేమ పరిపాలనలో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అహర్నిశలు శ్రమించారన్నారు. ప్రజా సంకల్ప యాత్ర ద్వారా ప్రారంభమైన జగన్ ప్రయాణం, కోట్లాది ప్రజల మన్ననలు పొందే స్థాయికి చేరుకుందని ఆయన తెలిపారు. వైఎస్ జగన్ సీఎం గా ఉన్నప్పుడు రాష్ట్రంలో సంక్షేమ పాలన కొత్తదారులు తొక్కిందని, దేశంలోనే తొలిసారి సంక్షేమ క్యాలెండర్ను ప్రవేశ పెట్టిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కిందని తమ్మినే ని అన్నారు. గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవ స్థ ద్వారా ప్రభుత్వం అవినీతికి తావు లేకుండా ప్రజ లకు సేవలు అందించడం జరిగిందని వివరించారు. అలాగే నియోజకవర్గ సమన్వయకర్త చింతడ రవి కుమార్, రాష్ట్ర కార్యదర్శి కే వి జి సత్యనారాయణ, కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దుంపల లక్ష్మణరావు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళుల ర్పించి పార్టీ 15 ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించా రు. ఈ వేడుకల్లో వైసీపీ నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. జగన్ మోహన్ రెడ్డి నాయక త్వంలో మరలా వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటు జరగాలని ప్రజానీకం అందరూ ఆకాంక్షిస్తున్నారని అన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిత

విశాలాంధ్ర-కవిటి: విద్యతోనే ఉజ్వల భవిత సాధ్యమని ప్రధానోపాధ్యాయులు ప్రసన్న లిమ్మయి అన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా పరిషత్ (ఒరియా) ఉన్నత పాఠశాల సహలాలపుట్టుగలో 10వ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురూ మాట్లాడుతూ పదివ తరగతి పరీక్షల్లో మంచి గ్రేడ్లు సాధించేందుకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా అపోటా కవిటి మండల శాఖ సహాలాలపుట్టుగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అపోటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దొలై, ప్రమోద్ ఫాఢీ, కేశవ్ పురియా, మనోజ్ మహారాణా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్కెట్ ఆశీల పాట వాయిదా

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస పురపాలక సంఘం పరిధిలోని రోజు వారి ఆశీల పాట, చింతాడ వారపు సంత, కమలాలు వసూళ్ల వేలం పాట బుధవారం వాయిదా పడింది. కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ ఆధ్వర్యంలో పాట నిర్వహించేందుకు గుత్తేదారులు హాజరయ్యారు. చింతాడ వారపు సంత 7,23,750 దేవునిపాటిగా ప్రారంభించనుందామని తెలపడంతో హాజరైన బోర హరినాధరావు, తంగి సుశీల లు అక్కడి నుండి వెను తిరిగారు. దీంతో వారపు సంత పాటను వాయిదా వేశారు. అలాగే రోజువారి మార్కెట్ ఆసీలు వసూలు పాటను 18 లక్షల ఇరవై నాలుగు వేల రూపాయలకు దేవుని పాటగా ప్రారంభించాలని తెలియజేయడంతో పాల్గొన్న వారిలో ముందుగా గుడ్ల సుశీల, నూక జ్యోతి ప్రతినిధులు వెనుతిరిగారు. దీంతో బొడ్డేపల్లి దాలినా యుడు ఒక్కడే ఉండడంతో దీనిని కూడా వాయిదా వేశారు. అలాగే కబేల పాట కూడా వీటితో పాటు వాయిదా వేస్తున్నట్లు తిరిగి ఎప్పుడు నిర్ణయించేది తెలియజేస్తామని మున్సిపల్ అధికారులు తెలిపారు. ఫిబ్రవరిలో జరగవలసిన ఈ వేలం పాట ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా వాయిదా పడింది. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత బుధవారం ఏర్పాటు చేసిన వేలం పాట కూడా వాయిదా పడడం అనేక విమర్శలకు దారితీస్తుంది.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వీడ్కోలు

విశాలాంధ్ర - పొందూరు: తాడివలస ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఇప్పటి నుంచే లక్ష్యాలను నిర్దేశించుకుని తదనుగుణంంగా ప్రయత్నాలు చేయాలని హెచ్ ఎం బల్ల కంటయ్య అన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 17వ తేదీ నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

జనసేన సమన్వయ కమిటీ సభ్యులు నియామకం

విశాలాంధ్ర-టెక్కలి: పిఠాపురంలో జరుగునున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని నియోజకవర్గాల వారిగా సమన్వయ కమిటీ సభ్యులను పార్టీ కేంద్రం కార్యాలయం నుండి విడుదల చేసినట్లు నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ కణితి కిరణ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా టెక్కలి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులుగా పల్లి కోటేశ్వరరావు, అనపాన జనార్దన, తాడేల చిరంజీవిని వెల్లడించినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేస్తూ జనసేన పార్టీని బలోపేతానికి కృషి చేయాలని, పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి నియోజకవర్గము నుండి జనసేన సైనికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బీఆర్ఏయూ రిజిస్ట్రార్గా ప్రొఫెసర్ సుజాత కొనసాగింపు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్గా ప్రొఫెసర్ పి. సుజాత ఏడాది పదవీ కాలం ఈ నెల 11వ తేదీతో ముగిసిందని వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని తెలిపారు. అయినప్పటికీ తదుపరి పాలకమండలి సమావేశం జరిగే వరకు రిజిసా ర్గా సుజాత కొనసాగుతారని చెప్పారు. కొద్ది రోజుల్లో పాలకమండలి సమావేశం నిర్వహిస్తామని, ఈ సమావేశంలో రిజిస్ట్రార్ నియామకంపై నిర్ణయం తీసుకుంటామన్నారు. అప్పటి వరకు ప్రొఫెసర్ సుజాత రిజిస్ట్రార్గా కొనసాగుతారని చెప్పారు.

నేటి నుంచి బాలపార్వతమ్మ పేరంటాలు వార్షికోత్సవం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: మండలంలో చిలకపాలెం పంచాయతీలోని పార్వతమ్మపేటలోని బాలపార్వతమ్మ పేరంటాల 56వ వార్షికోత్సవాలు ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు జరగనున్నాయని నిర్వాహకులు తెలిపారు. గురువారం ఉదయం కలశ స్థాపన, పసుపు, కుంక మార్చన పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అలాగే మూడు రోజుల పాటు వివిధ సాంస్కృతిక కార్య క్రమాలను జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు.